ChimataMusic.com

# రామచిలకా పెళ్ళికొడుకెవరే??

**చిత్రం: రామచిలక (1978)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మళ్ళీరాదు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మళ్ళీరాదు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

**చరణం 1:**

ఏరులాంటి వలపు.. ఎల్లువైనా వగపు..

ఎన్నెలంతా ఏరుపాలై ఎదురీతేనా??

ఏరులాంటి వలపు.. ఎల్లువైనా వగపు..

ఎన్నెలంతా ఏరుపాలై ఎదురీతేనా??

తుమ్మెదవరో..

తుమ్మెదవరో రాకముందే తుళ్ళిపడిన కన్నెగువ్వ

ఈడు కోరే తోడు లేక కుములుతున్న ప్రేమమొలక!!

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మళ్ళిరాదు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

**చరణం 2:**

గొంతులోని పిలుపు.. గుండెలోని వలపు

తీగ తెగిన రాగమల్లే మూగబోయేనా??

గొంతులోని పిలుపు.. గుండెలోని వలపు

తీగ తెగిన రాగమల్లే మూగబోయేనా??

గోరువంకా..

గోరువంకా దారివంక ఎన్నెలంతా తెల్లవారే..

పూత లోనే రాలిపోయే.. పులకరింత ఎందుకింక??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మళ్ళిరాదు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??